రాగం: పాడి

తాళం: ఆది

చక్కని తల్లికి చాంగుభళా తన
చక్కెరమోవికి చాంగుభళా

1. కులికెడి మురిపెపు గుమ్మరింపు దన
సళుపు చూపులకు చాంగుభళా
పలుకుల నొలపుల బతితో కసరెడి
చలముల యలుకకు చాంగుభళా

2. కిన్నెరతో బతి కెలన నిలుచు దన
చన్ను మెఱుగులకు చాంగుభళా
ఉన్నతి బతిపై నొరగి నిలుచు దన
సన్నపు నడిమికి చాంగుభళా

3. జందెపు ముత్యపు సరుల హారముల
చందనగంధికి చాంగుభళా
విందయి వేంకటవిభు బెనచిన తన
సందిదండలకు చాంగుభళా